1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 134 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 134 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Fri\day 28 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

## 2027 డిసెంబర్ నాటికి
# పోలవరం పూర్తి




- ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని
- పోలవరంలో నీళ్లు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తాం
- రాజకీయ వివక్షతో పోలవరం.. ప్రాజెక్టుకు తీవ్ర నష్టం
- ఇప్పటికి 73 శాతం పనులు పూర్తి
- గత పాలకుల అహంభావంతో ప్రాజెక్టుకు శాపం
- సీఎం చంద్రబాబు

**అమరావతి**

2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని చంద్రబాబు అన్నారు. పోలవరంలో నీళు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తామని కూడా సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. పోలవరం ప్రాజక్టులో భూములు కోల్పోయిన బాధితులకు పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామన్నారు. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని అన్నారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని చంద్రబాబు చెప్పారు. వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అధికారంలోకి - మిగతా3లో



## వైసీపీ హయాంలో
# బడా స్కాం

- మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్
- గత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారు
- ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం
- మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

**కృష్ణా**

నాటుసారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు 2016లో తొలిసారిగా నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖాధికారులతో ఇవాళ(గురువారం) మంత్రి కొల్లు రవీంద్ర - మిగతా3లో

## పిఠాపురం అభివృద్ధిలో
# మరో ముందడుగు



- పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి
- క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలి
- నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం

**అమరావతి**

పిఠాపురం అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పర్యటించారు. పిఠాపురం అభివృద్ధి పనులపై ఇవాళ(గురువారం) అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సమీక్ష చేపట్టాలి... క్షేత్ర స్థాయిలో - మిగతా3లో



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## బీసీ హాస్టల్ విద్యార్థి
# దుర్మరణం బాధాకరం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వార్డెన్ సస్పెన్షన్ కు ఆదేశం
- విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి
- తల్లిదండ్రుల కంట కన్నీరు రానీయొద్దు : మంత్రి సవిత



**అమరావతి**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన - మిగతా3లో



## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పేదలతో తానుండాలనేదే తన జీవితాశం
- నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నాం
- పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తాం
- మత సామరస్యాన్ని కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తాం



**విజయవాడ**

తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం విజయవాడలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమం లో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలతో తానుండాలనేదే తన జీవితాశమయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తామన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు ఆస్తులని కాపాడతామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత సామరస్యాన్ని - మిగతా3లో



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

# వైసీపీ హయాంలో బడా స్కాం

-మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతిమయమైన ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. మద్యం కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో మద్యం కుంభకోణం అతి పెద్ద స్కాం అన్నారు. ఢిల్లీలో కన్నా ఏపీలోనే మద్యం స్కాం ఎక్కువ అని టీడీపీ ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంటులో చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. జగనే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని నడిపించారని విజయసాయి రెడ్డి చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మద్యం తయారీ నుంచి అమ్మకం వరకు అన్నింటిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. జగన్ తన ఆదాయం పెంచుకుని... రాష్ట్ర ఆదాయం తగ్గించారని



మండిపడ్డారు. నాసిరకం మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని విమర్శించారు. అసలు మద్యం అమ్మకాలు, వచ్చిన ఆదాయంపై విచారణ జరుగుతుందని చెప్పారు. సిట్ వేసిన సాయంత్రమే ఫైళ్లను తగులపెట్టారన్నారు. అన్నీ విచారణ పూర్తి అయ్యాక తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బియ్యం కేసు ఇంకా మూయలేదు... తమపై అనవసరంగా మాట్లాడే వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

**కర్నూలు :** వైసీపీ హయంలో ఆంధ్రప్రదేవ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పోరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్‌ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జిఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్




ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్ఆర్ మీడియా సంస్థలకు లబ్ది చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.

**76 పేజీల నివేదిక?**

డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్ళించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

# కాకాణికి బిగిస్తున్న ఉచ్చు

**నెల్లూరు :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే మాజీ మంత్రి కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి...

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్చుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి



-మొదటిపేజీ తరువాయి

వచ్చాక వైసీపీ ప్రభుత్వం పైసా కూడా విదల్చలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో బాబు ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై విధంగా వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. జూన్ 2 దాటితే రెండు రాష్ట్రాలు బిల్లును ఆమోదిం చాలి. ఆ ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడం ప్రాజెక్టుకు దోహదమైంది. ప్రాజెక్టును పూర్తి చేయగలమనే ధీమాతో ముందుకెళ్లాం. పోలవరం ప్రాజెక్టును 73 శాతం పూర్తి చేశాం. పోలవరంపై 82 సార్లు వర్చువల్‌గా సమీక్షించాను. ప్రాజెక్టు ఆలస్యమవుతుందని పట్టిసీమ నిర్మాణం చేపట్టాం. ఎడమ ప్రధాన కాలువ పనులు కూడా వేగవంతం చేశాం. వైకాపా హయాంలో జరిగిన తప్పు.. చరిత్ర క్షమించరాని నేరం. జాతీయ ప్రాజెక్టు, ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. గతంలో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న సంగతి కూడా ఎవరికీ తెలియదు. కాఫర్‌డ్యామ్ సకాలంలో పని చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఊహించని నష్టం జరిగింది. ఐదేళ్లు ఏమీ చేయలేని పరిస్థితి. పీపీఏ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఒకసారి

ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి లాంటి ప్రాజెక్టు దెబ్బతినే పరిస్థితి తీసుకొచ్చారు. పోలవరం విషయంలో నిపుణుల కమిటీ పరిశీలించింది. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయ కక్షలతో రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టుపై కక్ష తీర్చుకున్నారు. డయాఫ్రమ్‌వాల్‌జి నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోంది. 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్‌కు పూర్తయ్యే పరిస్థితి ఏర్పడింది” అని చంద్రబాబు అన్నారు. ఈ ఉదయం పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

-మొదటిపేజీ తరువాయి



కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తామని తెలిపారు. ముస్లిం మైనార్టీలతో తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచీ అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకొన్నారు. సమైఖ్య ఆంధ్రలోనైనా.. నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్ధూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్ధూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చామన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మౌజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు.

రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అందరికి సీఎం చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత 40 ఏళ్లుగా తాను సైతం రంజాన్ మాసంలో భాగస్వామ్యం అవుతున్నానన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు.

ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. పాజిటీవ్ ఆలోచనలతో.. అందరూ బాగుండాలని పని చేస్తున్నారని తెలిపారు. ఖురాన్ నేర్పించిన మంచి గుణం.. డబ్బులున్నవాళ్లు పేదలకు సాయం చేయడమన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు.

## పిఠాపురం అభివృద్ధిలో మరో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని పరిశీలించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని ఆదేశించారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం చేశారు. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాంతిభద్రతల అంశంపై సంబంధిత విభాగం ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.







# లంచాలు ఇస్తేనే బిల్లులు చేస్తామంటున్నారు

పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

సీపీఐ పొదిలి మండల సెక్రటరీ కె.వెంకటరత్నం

4


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం


# మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా లింగంగుంట్ల రాములు

లాటరీలో పదవి కైవసం చేసుకున్న వైసీపి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 27)

పుల్లల చెరువు మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు ఎన్నికయ్యారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలో లాటరీలో ఆ పదవిని వైసిపి తన ఖాతాలో వేసుకోంది. గతంలో మండల పరిషత్ లో వైసిపికి పదకొండు, టిడిపికి నలుగురు సభ్యులున్నారు. ఇటీవల శతకొడు ఎంపిటిసి ఎంపిపి కందుల వెంకటయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టిడిపికి ఐదుగురు సభ్యులున్నారు. ముటుకుల,ఇసుక త్రిపురవరం ఎంపిటిసి సభ్యురాళ్లు టిడిపికి జైకొట్టడంతో టిడిపి సంఖ్యా బలం ఏడుకు పెరిగింది. వైసిపికి ఎనిమిది మంది ఉన్నారు. కానీ మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికకు వైసిపికి చెందిన గంగవరం ఎంపిటిసి కోట్ల నరసమ్మ హాజరుకాకపోవడంతో ఏడుగురు సభ్యులు, టిడిపి తరపున ఏడుగురు సభ్యులు హాజరయ్యారు. దీంతో ఇరు పార్టీల బలాబలాలు సమానంగా ఉండడంతో ఎన్నికల అధికారి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కెవిఎన్ ఉపేంద్రకుమార్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లాటరీ నిర్వహించారు. ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, నాయుడుపాలెం ఎంపిటిసి పెద్దిటి నాగభూషణమ్మ పేర్లతో ఒక్కొక్కరికి ఐదు చీటీలలో వారి పేర్లు రాసి, ఇరు వర్గాల సమ్మతితో లాటరీ తీయగా లింగంగుంట్ల రాములు పేరు రావడంతో ఉపాధ్యక్ష పదవికి రాములు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎంపిటిసి లింగంగుంట్ల రాములుకు ఎన్నికల అధికారి ఉపేంద్ర కుమార్ నియామకపత్రాన్ని అందజేసి, రాములుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికకు పోలీస్ శాఖ గట్టి భద్రతా ఏర్పాట్లను చేసింది. పోలీసులు ఎన్నికల కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. 50 మంది పోలీసులను నియమించారు. 144 సెక్షన్ విధించారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. మార్కాపురం డిఎస్పీ పర్యవేక్షణలో యర్రగొండపాలెం సిఐ ప్రభాకరరావు, ఎస్ఐ సంపత్ కుమార్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పోలీసు పహారా మధ్య ఎలాంటి గొడవలు లేకుండా ఉపాధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమంలో ఎంపిడివో వసంతరావు నాయక్, కార్యాలయ ఏవో మరియదాసు, ఈవోఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# బాలల బాల్యాన్ని బంగారం చేయడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాల నిర్మూలన, బాలల బాల్యాన్ని బంగారం చేయడమే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లాలో వినూత్నంగా చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా బాలల హక్కులపై అవగాహన, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, బాలలకు పోషకాహార ఆవశ్యకత వంటి అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాలల వనరుల కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. బాలల వనరుల కేంద్రంలో చేసిన ఏర్పాట్లను






పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలోని బాలల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రా ంగంతో పాటు స్వచ్ఛంద సంస్దలు, ప్రత్యేకంగా నీతి ఆయోగ్ నుంచి ఒక ప్రతినిధి ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల పై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తారని చెప్పారు. జిల్లాలో చేపట్టిన బంగారు బాల్యం కార్యక్ర మానికి స్కోచ్ అవార్డు రావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాగం, స్వచ్ఛంద సంస్థలు,

4

# అర్హత కలిగిన వారికి రుణాలు ఇవ్వాలి

బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)

రుణాలు మంజూరు చేయడంలో కేవలం లక్ష్యాలకే పరిమితం కాకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అందరికి రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరంలో మూడో త్రైమాసానికి సంబంధించిన రుణ పంపిణీపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పశుపోషణ, మత్స్య, వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ఎక్కువగా అవకాశాలు ఉన్నందున విరివిగా రుణాలు ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్త రావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. దీనిపై ఎల్‌డీఎం రమేష్ మాట్లాడుతూ పరిశ్రమలు - అనుబంధ రంగాలకు ఈ వార్షిక ప్రణాళికలో 2024 డిసెంబర్ 31వ తేదీ నాటికి 91.99 శాతం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 88.72 శాతం రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. మెప్మా ఆధ్వర్యంలోని స్వయం సహాయక సంఘాలకు లక్ష్యానికి మించి 4 రెట్లు రుణాలు ఇచ్చామని చెప్పారు. డీఆర్‌డీఏ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 83 శాతం రుణాలు ఇచ్చామని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలకు 71 శాతం రుణాలు ఇచ్చామన్నారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాల మంజూరుకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అర్హులైన ఎస్సీ,ఎస్టీ మైనార్టీ దరఖాస్తు దారులకు సాంకేతిక కారణాలను చూపిస్తూ రుణాల మంజూరులో జాప్యం చేయవద్దన్నారు. దరఖాస్తు చేయడంలో వారికి అవసర మైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఎఫ్ఐడీడీ రోహిత్ అగర్వాల్, నాబార్డు డీడీఎం రవి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, మెప్మా పీడీ శ్రీహరి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఏపీఎంఐపీ పీడీ పీవీ రమణ, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజన్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, మైనార్టి సంక్షేమ శాఖ ఈడీ ధనలక్ష్మి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, రూడ్ సెట్





4

# పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 27)

పల్లె సీమలు పరిశు భ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం

కొండపి నియోజక వర్గ పరిధిలోని 6 మండలాల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను గురువారం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రారంభించి సంబంధిత గ్రామ పంచాయతీలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద 2 వేల జనాభా కలిగిన గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలి విడతలో రాష్ట్రంలో 55.44 కోట్ల రూపాయలతో 903 ట్రాక్టర్లను కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాకు 120 ట్రాక్టర్‌లను రూ.7,36,80,000 ల విలువతో కేటాయించగా, కొండపి నియోజక వర్గానికి రూ.1.10 కోట్ల రూపాయలతో 18 ట్రాక్టర్లను కొనుగోలు



4

4

# పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం







చేసి నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాలలోని 18 గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెద్ద పంచాయతీలకు డ్రెయిన్ క్లీనర్స్‌ను కూడా మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉగాది నాడు పి 4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, నియోజక వర్గ పరిధిలోని మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల బాల్యాన్ని బంగారం చేయడమే లక్ష్యం

ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ అవార్డు సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఒంగోలు, కనిగిరి ఆర్ డి ఓ లు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, డిటీసి సుశీల, వికలాంగుల సంక్షేమం శాఖ ఏడీ అర్చన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారికి రుణాలు ఇవ్వాలి

డైరెక్టరు శ్రీనివాస రెడ్డి, జౌళి శాఖ సహాయ సంచాలకులు రఘునంద, ఏపీసీపీడీసీఎల్, వివిధ బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థల, వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# లంచాలు ఇస్తేనే బిల్లులు చేస్తామంటున్నారు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 27)

గత కొన్ని రోజులుగా పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై సోషల్ మీడియాలో, షణ్ముఖ వెలుగు దినపత్రికలో "మాకు లంచాలు ఇవ్వండి... ఇస్తేనే బిల్లులు చేస్తాం" అనే కథనం ప్రచురితమైంది. సదరు అవినీతి ఆరోపణలపై పొదిలి మండల సీపీఐ కార్యదర్శి కె వెంకటరత్నం గురువారం స్పందించారు. ఇటువంటి అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్టు వర్కులు చేసే కాంట్రాక్టర్లకు గాని, ట్రాక్టర్లు పెట్టి వాటర్ సప్లై చేసే కాంట్రాక్టర్లకు గాని బిల్లులు పడేదే ఆరు నెలలకో, సంవత్సరానికో బిల్లులు ప్రభుత్వం వేస్తుంటే, ఆ బిల్లులలో, మాకు 3 శాతం లేదా 5 శాతం కమిషన్ ఇవ్వమని లేదా మీ బిల్లులు చేయమని కాంట్రాక్టర్లను వేధిస్తూ వారిని మానసికంగా మనోవేదనకు గురి చేస్తున్న పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సీపీఐ పార్టీ తరపున కాంట్రాక్టర్‌లను కలుపుకొని ఆర్‌డబ్ల్యూఎస్ ఆఫీసుని ముట్టడిస్తామని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై క్షుణ్ణంగా విచారణ జరిపించాలి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 27)

గుడ్లూరు మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కవనెంట్ చర్చ్ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు రెవ జె జార్జి ప్రారంభించారు. పాస్టర్ జడ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి సంబంధించి అనేక అనుమానాలకు దారి తీసే విధంగా ఫోటోగ్రాఫ్ , ఆయన మొహం మీద గాయాలు , షర్ట్ మీద షూ మార్క్, బాడీ మీద బైకు పడి ఉండడం చూస్తే ఇది సహజ మరణం కాదు, ఉద్దేశపూర్వకంగా చేసి ఉంటారని అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయన్నారు. ఈ మృతిపై అధికారులు, హోం మినిస్టర్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రత్యేక దృష్టి పెట్టి కేసును విచారించాలన్నారు. క్రైస్తవ కుటుంబానికి పెద్దదిక్కైనా ప్రవీణ్ పగడాల కుటుంబానికి ఆయన ఏర్పాటు చేసుకున్న ఫౌండేషన్‌లోని పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని గుడ్లూరు మండల పాస్టర్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. అనంతరం పాస్టర్ సుభాష్ పాల్ మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆయనది సహజ మరణమా లేదా హత్యనా అనే అంశాన్ని క్షుణ్ణంగా విచారణ జరిపించి ఆయన కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలని క్రైస్తవ సంఘాలు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు,శాస్త్రీ వేద నాయగం, జాన్,జార్జ్,కుమార్, మెతుషెల ,ప్రభుదాస్, ప్రభాకర్, రాంబాబు,కృపరావు, ముత్తయ్య,కళ్యాణ్ గుడ్లూరు మండల పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 27)




ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో ఇఫ్తార్ విందులు నిర్వహిస్తుంది. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసేవారు. ఆ క్రమంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముస్లింలలో ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యే ఉగ్ర కు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం జరిగిన మున్సిపల్ సమావేశంలో సైతం మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను ప్రశంసించడం గమనార్హం. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ఉగ్ర పని చేస్తున్నారని సమావేశంలో చెప్పడం అందుకు కౌన్సిల్ సభ్యులు కూడా చప్పట్లతో ఆమోదం తెలపడం మరో విశేషం. అయితే ఏప్రియల్ 2న ప్రారంభించే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అందరూ తరలిరావాలని ఎమ్మెల్యే ఉగ్ర ఛైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లను కోరడం జరిగింది. గత వైసీపీ పాలనలో మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లందరూ వైసీపీకి చెందిన వారే అయినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాలకవర్గాన్ని డమ్మీ చేసి సొంత అజెండాతో పనులు చేసి మున్సిపల్ నిధులను కూడా బొక్కేశారని అప్పట్లో సభ్యులు తీవ్ర ఆగ్రహంతో మున్సిపల్ సమావేశాలకు కూడా గైర్హాజరైన సంఘటనలు పాఠకులకు విధితమే.



# జాతీయ ఉగాది కవి సమ్మేళనానికి నెమ్మానికి ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)



ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, వారి ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులో జరిగే ద్విశతాధిక జాతీయ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనం జరగనుంది. ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు ఒంగోలుకు చెందిన సాహిత్య వేత్త నెమ్మాని సీతారామమూర్తికి ఆహ్వానం అందింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ సంచాలకులు డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ ఆయనకి వర్తమానం పంపారు.

# నాగరెడ్డి లక్ష్మీ నారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఆదాల





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

నాగారెడ్డి లక్ష్మీనారాయణ సతీమణి ఇటీవల కాలంచేశారు. ఈ నేపథ్యంలో వారి ఉత్తరక్రియలకు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు గురువారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లోని నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి మాజీ ఎంపీ ఆదాల అశ్రునివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియలో పాల్గొన్నవారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్‌రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, నాగా శ్రీనివాసులురెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లకొండ వెంకయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల నందు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రసూతి హాస్పిటల్‌లో ఓపి విభాగాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో పేద, నిరుపేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా ఈ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు గౌడ్, బోడె వీర బ్రహ్మారెడ్డి, మొగరాల సురేష్, దారా మల్లి, అబీదా సుల్తానా, హాస్పిటల్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సంఘాలతో ప్రత్యేక సమావేశం జరపండి

## అంబేద్కర్, జగజ్జీవన్ జయంతి ఏర్పాట్ల పై సమావేశం ఏర్పాటు చేయండి

## కలెక్టర్‌ను డిమాండ్ చేసిన దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)



ఎస్సీ, ఎస్టీ కులాల ప్రజల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను నాగేంద్ర కలెక్టరేట్లో కలిసి దళిత సమస్యలపై మాట్లాడారు. గతంలో ఎస్సీ,ఎస్టీ సంఘాలతో కలెక్టర్లు సమావేశం జరిపి, సమస్యలు తెలుసుకునే వారన్నారు. ఈ సమావేశాల వల్ల మండలాల్లో, డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో, జిల్లా కార్యాలయాల్లో ఎస్సీ,ఎస్టీల సమస్యలపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. 2020 తర్వాత ఇలాంటి సమావేశమే జరగలేదన్నారు. ఎస్సీ,ఎస్టీలకు స్మశాన స్థలాలను ఏర్పాటు, పర్యవేక్షణకు సంబంధించి 2008లో జీఓ 1235 ఇచ్చి 17 ఏళ్ళు గడుస్తున్నా, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయలేదన్నారు. పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఉన్న మార్గదర్శకాలను నాగేంద్ర కలెక్టరుకు చూపించారు. గ్రీవెన్స్ సెల్లుకు వచ్చే ప్రజల్లో 75% మంది ఎస్సీ, ఎస్టీలేనన్నారు. స్పందనకు హాజరయ్యే ప్రజల మెజారిటీ సమస్య భూమి అని, కోనేరు రంగారావు కమిటీ సిబ్బంది అధికారులకు, రెవెన్యూ అధికారులు ఇతర పనులు చెబుతున్నారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీల భూమి సమస్యల్ని తెలుసుకునేందుకు గతంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే ఏర్పాటు చేశారన్నారు. సంవత్సరానికి రెండుసార్లు ఎస్సీ, ఎస్టీ సంఘాలతో కలెక్టర్ సమావేశమయ్యే వారన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఒకసారి, ఏప్రిల్ నెలలో జరిగే అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ జయంతి ఏర్పాట్ల గురించి చర్చించేందుకు మరోసారి సమావేశాలు జరిగేవన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఈ ఆనవాయితీ గురించి కలెక్టరుకు చెప్పలేదన్నారు. ఫలితంగా 2020 నుంచి ఎస్సీ,ఎస్టీ సంఘాలతో సమావేశం జరగలేదన్నారు. ఏప్రిల్ నెల దగ్గర పడుతున్నా, అంబేద్కర్, పూలే, జగ్జీవన్ జయంతి వేడుకల ఏర్పాట్ల గురించి చర్చించేందుకు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. తహసీల్దార్లు ప్రతినెల 30వ తేదీ సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఒకరో ఇద్దరో తహసీల్దార్లు మాత్రమే సివిల్ రైట్స్ డే జరుపుతున్నారని నాగేంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వారంలోనే అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ పూలే జయంతి వేడుకల ఏర్పాట్లపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. ఎస్సీ,ఎస్టీల స్మశాన స్థలాల పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. సివిల్ రైట్స్ సక్రమంగా నిర్వహించేలా సర్క్యులర్ జారీ చేస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ అధికారులకు చెప్తానని కలెక్టర్ తమీమ్ అన్సారియా నాగేంద్రకు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, దళిత నాయకులు కసుకుర్తి ఆగమన రాజు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కటికల వెంకటరత్నం

## పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుంది

### కటికల వెంకటరత్నం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 27)

వైసిపి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలానికి చెందిన యువ నాయకులు కటికల వెంకటరత్నం నియమింపబడ్డారు. ఈ సందర్భంగా గుడిపాటిపల్లి యూత్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, జయరాంరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, పాపబత్తిని నాగేశ్వరరావులు మాట్లాడుతూ గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి నేడు రాష్ట్రస్థాయి పదవి రావడం ఆనందదాయకమని ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి నియోజకవర్గ నాయకులు అందరికీ గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలానే ఎన్నికైన యువ నాయకులు కటికల వెంకటరత్నానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారన్నారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకటరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు అలానే కనిగిరి నియోజకవర్గ బాధ్యులు దద్దాల నారాయణ యాదవ్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల మాజీ సింగల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సైకం వెంకటేశ్వర, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, జయరాం రెడ్డి, వెలిగండ్ల మండలం సేవధల్ అధ్యక్షులు చెన్న కిష్టయ్య, కాకర్ల మోషే, గోన యేసయ్య, గోన సుబ్బులు, ఆదెయ్య, గోన రమేష్, పరిసపోగు దేవదానం, గోన షద్రక్, పల్లెపోగు నాని, రవి కాకర్ల, కిరణ్, గోన నతనియల్, తదితరులు పాల్గొన్నారు.



# నుడా నిధులతో పార్కు అభివృద్ధి

## నిధులు అతి త్వరలో మంజూరు

## నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్, శోధన్ నగర్ మున్సిపల్ పార్క్ స్థలాన్ని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో కలసి పరిశీలించారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ నుడా నిధులతో పార్కును అభివృద్ధి చేసేందుకు నిధులను అతి త్వరలో మంజూరు చేసి పార్కును అభివృద్ధి చేసి, ప్రజలకు అంకితం చేస్తామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నుడా నుండి నిధులు కేటాయిస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదర్ భాయ్, రియాజ్, శెట్టిపల్లి అనిల్, మల్లికార్జున్ రెడ్డి, బషీర్, శ్రీను, మహేష్, విష్ణు ప్రియ, రాజేశ్వరి, పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములు సందర్శించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గురువారం స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోదాములను సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల తలుపులు తెరిచి వాటిలో భద్రపరిచిన అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటిండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కోనేటి వెంకటరావు (టీ.డీ.పీ), దండు శ్రీనివాసరావు ( బిజెపి), ఎం.రమేష్ (జనసేన), దామరాజు క్రాంతి కుమార్ (వైసీపీ), ఎస్కే రసూల్ (కాంగ్రెస్), తదితరులు పాల్గొన్నారు. ఈవీఎంల పరిస్థితిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# కాకర్ల పంచాయతీకి టాక్టర్ అందజేసిన మంత్రి స్వామి





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 27)

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం కొండపి నియోజకవర్గ 6 మండలాల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మద్రిపూడి మండలంలోని కాకర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ మేళం శివన్నారాయణ, గ్రామ నాయుకులు ఆధ్వర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కాకర్ల పంచాయతీ కేటాయించిన టాక్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముకుంద రమణయ్య, సెక్రటరీ రాజకుమారి, గ్రామ టిడిపి నాయకులు వేమిరెడ్డి రమణారెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, గంగిశెట్టి శ్రీను, సి హెచ్ బ్రహ్మయ్య, నల్లగట్ల కాశీయా, బోయపాటి కృష్ణారెడ్డి, బండారు శ్రీను,సురసాని కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకాణి పై అక్రమ కేసులు దుర్మార్గపు చర్య

## వైసీపీ జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచర్ల ధనకోటి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 27)

గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన కొనసాగుతూ ఉందని, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వైసీపీ జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచర్ల ధనకోటి ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకుల గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరూ బుద్ధి చెబుతారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఆచరణలో పెట్టకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధానాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారు. రాష్ట్రంలోని మేధావులు , కమ్యూనిస్టులు ఆంధ్రలో అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగ విధానాన్ని ఖండించాలని మనవి చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వాన్ని మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం ఆనవాయితీ అయిపోయింది. ఈ పాలన ఎంతో కాలం కొనసాగదు. ప్రజలందరూ గమనిస్తున్నారు ఆయన తెలిపారు.

# తిరుపతి పార్లమెంటు రహదారి సమస్యలకు పరిష్కారం చూపండి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తిరుపతి ఎంపీ గురుమూర్తి భేటి

## త్వరలోనే తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభానికి గడ్కరీ హామీ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

తిరుపతి పార్లమెంటు పరిధిలోని జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యలు, ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాయుడుపేట, తూర్పు కనుపూరు జాతీయ రహదారి -71లో ప్యాకేజ్ 4, వరగలి క్రాస్, తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ ప్యాకేజ్ 2లో సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు మంజూరు చేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ కోరారు. ఈ రహదారుల్లో రూపొందించిన అండర్ పాస్‌ల డిజైన్ కారణంగా ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పొలాలలో రహదారులు నిర్మిస్తున్నందున వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. రైతులు ప్రధానంగా రహదారికి ఒక వైపు నుంచి మరో వైపుకు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలిచేందుకు, వ్యవసాయ సామగ్రిని తీసుకెళ్లేందుకు అనువుగా సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్‌లు అవసరం అని ఆయనకి వివరించారు. ఆయా ప్రాంతాలలో రైతులు చేపట్టిన ఆంధోళన కార్యక్రమాల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సర్వీసు రోడ్లు, అండర్ పాస్‌లు కావాలని రైతులు అందించిన వినతి పత్రాలతోపాటుగా సమగ్రమైన వివరాలను ఆయనకు అందజేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ ఈ రహదారులకు సంబందించి మరోసారి పరిశీలన చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని అదికారులను ఆదేశించారు తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా డిజైన్ లలో స్వల్ప మార్పుల కారణంగా ఆలస్యమైనదని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు. రేణిగుంట, నాయుడుపేట మధ్య జాతీయ రహదారిపై నుంచి సర్వీసు రోడ్లకు ప్రవేశం లేదని, ప్రస్తుత డిజైన్ స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉందని ఆయనకి వివరించారు. అలాగే ఈ రహదారిపై శ్రీకాళహస్తి నుండి ముచ్చువోలు, వెంకటగిరిల రోడ్డును కలిపేందుకు యాక్సెస్ రోడ్డు, చావలి నుండి గుర్రపుతోట జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, చిల్లకూరు నుండి గుర్రపుతోట వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని అభ్యర్థించారు.

# ప్రవీణ్ మృతి పై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)

ఈ నెల 24న దైవజనులు ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణించారు. రెండు తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాజములు దైవ జనుడు ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదముగా భావించి ఈ విషయమై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాల్సినదిగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టియున్నారు. ఈ తరుణంలో నగరంలోని క్లౌపేట క్రిష్టియన్ యూత్ అసోసియేషన్ సీసివైయే ఆధ్వర్యంలో గురువారం రాత్రి ప్రవీణ్ పగడాల మృతి గురించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, వారి కుటుంబ ఆదరణ నిమిత్తం క్లౌపేట ఆడిటోరియం ప్రాంగణంలో కొవ్వొత్తులతో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గూడూరి ప్రశాంత్ మాట్లాడుతూ దైవజనులు ప్రవీణ్ పగడాల దేవుడు తనకు అప్పగించిన పనిని పూర్తి చేసి మంచి కీర్తిని పొందారన్నారు. కార్యదర్శి డాక్టర్ రాజ్ విమల్ మాట్లాడుతూ దైవజనులు ప్రవీణ్ పగడాల అంతిమ యాత్ర తీరు ఒక మాజీ ముఖ్యమంత్రి అంతిమ యాత్రతో సమానంగా జరిగిందని, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారత దేశం, ప్రపంచమంతా ఆయన క్రైస్తవ విశ్వాస జీవితం గురించి తెలుసుకొన్నారని ప్రతి క్రైస్తవుడు భారత పౌరుడు అతని జీవితాన్ని మాదిరిగా ఉంచుకుని బ్రతకాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విచారణ అధికారిని నియమించినట్లు తెలిసిందని, నిష్పక్షపాతమైన విచారణ జరిపించి ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీవైఏ ప్రెసిడెంట్ గూడూరి ప్రశాంత్, కార్యదర్శి డాక్టర్ రాజ్ విమల్ గుర్రాల, ట్రెజరర్ కెఆర్‌టి పాల్, టి జయజీత్ బాబు, శుభాకర్, తేళ్ళ ప్రేమ్ చంద్రరావు, ఎద్దు శశికాంత్, గంగవరపు సందీప్, పట్రా ఐజక్, తదితర పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# వైపాలెం నియోజకవర్గంలో టిడిపికి నూకలు చెల్లాయి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, మార్చి 27)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లాయని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీకి బలం ఉన్నప్పటికీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వ్యక్తిగత స్వార్థానికి వెళ్లి తమ సభ్యులను చీల్చేందుకు కుట్రపన్ని, జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో ఎత్తులకు పైఎత్తులు ఏసారని ఆరోపించారు. అయితే వారి ఎత్తులను చిత్తులు చేసి మూడు మండలాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ విజయం స్ఫూర్తితో జరగనున్న ప్రతి ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు. త్రిపురాంతకం మండలంలో ఆళ్ల ఆంజనేయ రెడ్డిని దెబ్బ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారని పేర్కొన్నారు. తమ పార్టీ సభ్యుడైన యల్లారెడ్డిని టిడిపికి అనుకూలంగా మార్చుకొని ఎంపీపీ పదవి ఆశ చూపి అతని చేత లక్షలు ఖర్చు చేయించారని చెప్పారు. తాను యల్లారెడ్డికి ఎన్నోసార్లు నచ్చ చెప్పానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలి తప్ప వ్యతిరేకంగా వ్యవహరించకూడదని చెప్పిన టిడిపి ఇన్చార్జి మాటలు విని మోసపోయాడని తెలిపారు. ఈ క్రమంలో యల్లారెడ్డికి సీనియర్ నాయకుడైన కోట్ల సుబ్బారెడ్డి కూడా సహకరించడం సిగ్గుచేటు అన్నారు. కోట్ల సుబ్బారెడ్డికి పార్టీ ఎంతో చేసిందన్నారు. అయినా ఈరోజు జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేయడం దుర్మార్గమన్నారు. అతనిపై కూడా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన సుజనను సైతం చెయ్యత్తకుండా అడ్డుకోవడం నీ చతి నీచమన్నారు. దీనికి తోడు ఆళ్ల ఆంజనేయ రెడ్డి భార్య సుబ్బమ్మ ఎంపీపీగా గెలవకుండా ఆంజనేయ రెడ్డి పై తప్పుడు కేసులు బనాయించి ఎన్నికలకు నాలుగు రోజులకు ముందు అరెస్టు చేసి రిమాండ్ లో ఉంచటం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్టగా మారిందన్నారు. అయినప్పటికీ వైసిపి అభ్యర్థులు నిజాయితీగా ఓటు వేసి ఆళ్ల సుబ్బమ్మను గెలిపించడం శుభ పరిణామం అని చెప్పారు. పుల్లలచెరువు మండలంలో వైసిపి అభ్యర్థులకు బలం అధికంగా ఉన్నప్పటికీ ఎంపిటిసిలను ఎన్నికకు రాకుండా అడ్డుకోవడం లాంటి నీటి మాలిన పనులు చేశారని ఆరోపించారు. అయితే అక్కడ సమాన అభ్యర్థులు ఉండటంతో లాటరీ వేస్తే ఆ దేవుడు కరుణించి వైసీపీకే వైస్ ఎంపీపీ పదవి దక్కిందన్నారు. వైస్ ఎంపీపీగా లింగం గుంట్ల రాములను నియమించడం శుభపరిణామం అన్నారు. యర్రగొండపాలెంలో చనిపోయిన కో ఆప్షన్స్ సభ్యుడు విజయకుమార్ కుటుంబంలోనే మరొకరికి కో ఆప్షన్స్ సభ్యుడిగా తాము నిర్ణయించామన్నారు. అయితే అధికారులు సుందర్ రాజుకు కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా సమయం దాటిపోయేలా చేయడంతో సయ్యద్ సాదిక్ ను కో ఆప్షన్ సభ్యునిగా బరిలో నిలిపామన్నారు. పదిమంది సభ్యుల బలంతో సాదిక్ విజయం సాధించారని చెప్పారు. ఇలా ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారని చెప్పారు. ప్రజలను న్యాయంగా పాలించి వారికి అవసరమైన సంక్షేమ పథకాలు అందించాల్సింది పోయి వర్గాలు సృష్టించి లేనిపోనివి ఆశ చూపి దండుకోవడమే ధ్యేయంగా టిడిపి ఇన్చార్జి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ ఆటలు ఎక్కువ రోజులు సాగవు అన్నారు. ఇప్పటివరకు ఆయన బుదదలో మాత్రమే పద్దారనుకున్నాం కానీ ఊబిలో పడి కొట్టుమిట్టాడుతున్నాడని చెప్పారు. పది నెలల కాలంలో పది పైసల అభివృద్ధి కూడా చేయని టిడిపి ఇన్చార్జి అభివృద్ధి చేశామంటూ ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన రోడ్లను చూపించడం సబబు కాదన్నారు. రోడ్లు బువ్వ పెడతాయా అని ప్రశ్నించారు. తొందరలోనే యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో టిడిపిలో కీలకంగా ఉన్న 500 నాయకులు వైసీపీలో చేరనున్నట్లు జోస్యం చెప్పారు. ఇప్పటివరకు తాను నీతిమాలిన రాజకీయాలు చేయలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి అధికారపక్షం నియోజకవర్గానికి అభివృద్ధి చేస్తుందని ఎదురు చూస్తే ఇక్కడ అభివృద్ధికి బదులు అవినీతి తెచ్చు మీరుతోందని పేర్కొన్నారు. సర్పంచుల నిధులు కాజేయడం సరికాదన్నారు. అధికారులు కూడా తమ పని తాము చేసుకోవాలే తప్ప నియోజకవర్గంలో రాజకీయాలు చేస్తున్నారని వారి పని కూడా చూస్తామని హెచ్చరించారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా కార్యాలయాలకు వెళ్లి తమ పనులు చేయాలంటూ ప్రశ్నించాలని తెలిపారు. చేయకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, ఉడుముల శ్రీనివాసరెడ్డి,ఏకుల మునలారెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆదిశేషు, బాల గురవయ్య, ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సూర్య రమేష్, కోటిరెడ్డి, గాలిరెడ్డి, అరుణ బాయి, నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

## రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 27)

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని సిహెచ్ సి, పిహెచ్‌సిల డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్స్, ఆశా వర్కర్లతో సమావేశమై ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారి చేసారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలు అందించి. శిశు, మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఓపి, ఐపి సేవలు మెరుగుపరచాలని తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అనవసరమైన రిఫరెన్స్ చేయకుండా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్లు కృషి చేయాలని, దీనికి గాను ఆశా వర్కర్లుకు ప్రోత్సాకాలు అందచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కొండపి లోని సిహెచ్‌సిలో పూర్తి స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, ఈ విషయమై ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, డిపిఓ వెంకట నాయుడు, కొండపి నియోజజవర్గ పరిధిలోని సిహెచ్‌సి, పిహెచ్‌సిల డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్స్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 27)

మండల కేంద్రమైన ఉలవపాడులోని డిఆర్ డి ఏ కార్యాలయంలో గురువారం డిఈఏఎఫ్ ఆర్థిక సహాయంతో బ్యాంకు సేవలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ అంకమ్మ, ఏపీజీబీ మేనేజర్ నిర్మల, కెనరా బ్యాంక్ కౌన్సిలర్ రవిశంకర్, ఏపీజీబీ రిటైర్డ్ మేనేజర్ సూర్య ప్రకాష్ అవార్డు సంస్థ సెక్రటరీ రమణయ్య, డీఆర్‌డీఏ కంప్యూటర్ ఆపరేటర్ మాధవి పాల్గొన్నారు. ఎస్ఐ అంకమ్మ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆన్‌లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ యాప్ల జోలికి వెళ్లొద్దని, మహిళలు చిట్టి పాటలు, ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దగ్గర డబ్బులు దాచవద్దని, ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న రిజర్వ్ బ్యాంకు, అవార్డు సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులలో కొంత అవసరాలకు వాడుకొని కొంత పొదుపు చేయాలని, డబ్బు విలువ తెలుసుకోవాలని తెలిపారు.

బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సక్రమంగా ఉపయోగించుకుని తిరిగి చెల్లించి పరపతి పెంచుకోవాలన్నారు. అవార్డు సెక్రటరీ రమణయ్య మాట్లాడుతూ అందరూ సామాజిక భద్రత పథకాలలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో నగదు రహిత లావాదేవీల గురించి కళాకారులు ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకుంది. అవార్డు సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ పిపిటి ద్వారా పొదుపు, డిపాజిట్లు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదుపు గ్రూపు మహిళలు, రైతులు, విద్యార్థులు అవార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోషన్ బి పడాయి బి శిక్షణ





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 27)

కొండపి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోషన్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం మూడు రోజు సందర్భంగా సిడిపిఓ మాధవి లత ఆధ్వర్యంలో మండల సూపర్వైజర్ టి విక్టోరియా రాణి, అంగన్వాడీ శిక్షణ ఇచ్చారు. మూడు సంవత్సరాల చిన్నారులకు వచ్చే లోపాలను గుర్తించి తద్వారా చిన్నారుల వచ్చే అంగవైకల్యాన్ని నివారించవచ్చున్నారు. కాబట్టి తల్లులకి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

# గంటనపల్లి మాచర్ల ఉపసర్పంచ్ పదవికి ఎన్నిక





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 27)

ప్రకాశం జిల్లా కొండపి మండలం పెరిదేపి ఉప సర్పంచి ఎన్నిక సందర్భంగా మొత్తం 10 వార్డులుగాను ఆరో వార్డు నెంబర్ సిపిఎం అభ్యర్థి కాలే మల్లికార్జున, ఐదో వార్డు అభ్యర్థి గంటినపల్లి మాచర్ల అభ్యర్థిని బలపరచగా, మిగిలిన 9 మంది సభ్యులు ఏకగ్రీవంగా, ఉప సర్పంచ్ గంటనపల్లి మాచర్ల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంటనపల్లి మాచర్ల ఉపసర్పంచ్ పదవికి ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఎం అంజలీదేవి తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగినందున సునీత ఎస్సై ప్రేమ్ కుమార్ అభినందన తెలిపారు.

# బెట్టింగ్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి

## వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

బెట్టింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెల్లూరు నగర డిఎస్పీ కార్యాలయంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్‌రెడ్డి నగర డిఎస్పీ సింధు ప్రియా వినతి పత్రం అందజేశారు. బెట్టింగ్ మాఫియా బారిన పడి ఎంతోమంది యువత పెడద్రోవ పడుతున్నారని డిఎస్పికి వారు వివరించారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున ఆశ్రిత్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో రోజు రోజుకు బెట్టింగ్ మాఫియా జోరుగా విస్తరిస్తుందన్నారు. ఎంతోమంది యువత ఈ బెట్టింగ్ మాఫియా వలలో చిక్కుకొని వారి జీవితాలను చిన్నబిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెట్టింగ్ మాఫియా పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెట్టింగ్ ను ప్రోత్సహిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బెట్టింగ్ మాఫియా ఆగడాలను అరికట్టే విధంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బెట్టింగ్ మాఫియాను అరికట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 27)

పలనాటి ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. ఆలయ లోపల నూతనంగా నిర్మిస్తున్న యాగశాలను, వాహనశాలన పరిశీలించారు. అలానే కల్యాణ మండపం, వీరభద్రుడి స్వామి ఆలయం, స్వామి వారి రథాన్ని పరిశీలిస్తూ కలయతిరిగారు. అనంతరం స్వామి వారి రథోత్సవానికి సంబంధించిన మాడ వీధుల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ జెండా దిమ్మె ఏర్పాటు స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, మార్చి 27)

వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ పక్కన టిడిపి జెండా దిమ్మె నూతనంగా నిర్మిచేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో పార్టీ జెండా దిమ్మెలను నిర్మిచాలని అధిష్టానం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక టీడీపీ కేడర్ సన్నద్ధమవుతుంది. ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట సంజీవిని ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, మార్చి 27)

సీఎం సహాయ నిధిని పేదల పాలిట సంజీవని అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గురువారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 49 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన రూ.48 లక్షల 80 వేల నగదు చెక్కులను ఆయన అందజేశారు. నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఆపన్న అస్తంలా ఉన్న సీఎం సహాయ నిధిని ఆపదలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## చాకిచెర్ల పంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ గ్రామ సభ








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 27)

మండల పరిధిలోని చాకిచెర్ల పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ విజయమ్మ అధ్యక్షతనలో సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులలో జరిగిన లోటుపాట్లు గురించి ఎస్ఆర్‌డి నీలకంఠం గ్రామ ప్రజలు నాయకులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వంశీ, డి ఆర్ పి శివ, టి ఏ జానీ, టిడిపి నాయకులు మిరియం మల్లికార్జున, సుదర్శి సాంబయ్య, ఏందేటి శ్రీను, తాటితోటి రవి, సుదర్శి శ్రీను, మిరియం భాస్కర్, పి. శ్రీను, యు. రఘు, వి.సోమయ్య పాల్గొన్నారు.

# చిత్రకారులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం

### కంభం చిత్రాకళాకారులు కుంచె పడితే అవార్డులు రావాల్సిందే
### అంతరించి పోతున్న చిత్ర కళను, కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
### చిత్ర కళాకారుల ఆవేదన








(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 27)

కంభం మండలం గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ ఆవరణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన చిత్రకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గత 35 సంవత్సరాలుగా చిత్రలేఖనంలో అఖండ ప్రతిభను చాటుతూ ఇప్పటికీ 58 జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవార్డులు సాధించిన డాక్టర్ వజ్రగిరి జస్టిస్ పాల్గొని చిత్రకారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా తెలిపారు.





ఈ కార్యక్రమానికి సంద్రపాటి ప్రభాకర్ గఅధ్యక్షత వహించి మాట్లాడుతూ మన కంభం ప్రాంత చిత్రకళాకారులు అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖనంలో అవార్డులు సాధించటం మన ప్రాంతానికి గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని మన కంభం పట్టణాన్ని జాతీయస్థాయిలో నిలబెట్టాలని తెలిపారు. 2024 -25 సంవత్సరాలలో అమలాపురంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో కంభం పట్టణం కు చెందిన పటాన్ ఖాసీం ఇంటర్నేషనల్ అవార్డులు 4, నేషనల్ అవార్డులు 7. అలానే యం రాజశేఖర్ రాజు ఇంటర్నేషనల్ అవార్డులు 3, నేషనల్ అవార్డులు 6. ఇ వెంకట్ ఇంటర్నేషనల్ అవార్డు 1, నేషనల్ అవార్డులు 4. విజయ్ కుమార్ ఇంటర్నేషనల్ అవార్డు 1, నేషనల్ అవార్డు 1 సాధించారు. అదేవిధంగా గిద్దలూరు చెందిన శేఖర్‌కి నేషనల్ అవార్డు 5 ఇంటర్నేషనల్ అవార్డు 3 సాధించారు. ప్రస్తుత ప్రసిద్ధిగాంచిన చిత్రకారులుగా అంతర్జాతీయ స్థాయిలో "అవర్ ఆర్టిస్ట్ బోర్న్ టు ఎక్సెల్" అనే పుస్తకంలో వినుకొండ వాస్తవ్యులైన ఇంటర్నేషనల్, నేషనల్ అవార్డుల గ్రహీత డా.వజ్రగిరి జస్టిస్‌కి, కంభం మండలం నకు చెందిన పఠాన్ కాసింకి ,,అలానే యం.రాజశేఖర్ రాజుకి ఈ ముగ్గురికీ కూడా అందులో వారు వేసిన బొమ్మలు, ఫోటోతో సహా వారి వివరాలను వారికి ఒక పేజీ కేటాయించారు. ఇది కంభం మండలంనకు గర్వకారణంగా పరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మల్లికార్జున (గిద్దలూరు బార్ అసోసియేషన్ సెక్రటరీ) కొత్తపల్లి విజయ కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు)దాసరి యోబు (బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు) పాండు ( రిటైర్డ్ ఎంప్లాయ్ సెక్రటరీ) పుల్లయ్య ఎక్స్ ఆర్మీ యూనియన్ ప్రెసిడెంట్, డి. యోబు స్వచ్ఛంద సేవ సంస్థ, డాక్టర్ సద్దాం ( సంఘ సేవకులు )మరియు చిత్రకారులు చిత్రకళాభిమానులు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 27)

విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల రూరల్ మండలం అలుగురాజుపల్లి న్యూట్రన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ 24వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను కళాశాల కార్యదర్శి జున్ను శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ, నడవడితోనే చదవుల్లో, ఉన్నత ఉద్యోగాల్లో యువత రాణించగలరని వివరించారు. మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాం కన్న కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన కోరారు. దేశ చరిత్రలో సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతోందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 227 ఇంజనీరింగ్ కళాశాలలకు ఒకేసారి అనుమతులిచ్చి, 25 సంవత్సరాల క్రితమే నూతన శకానికి శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు. నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కూడా ఆనాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన అనుమతితోనే ఏర్పాటైందని చెప్పారు. ఇంజనీరింగ్,ఐటి సెక్టార్లు ఈ ప్రపంచానికి ఎప్పటికీ అవసరమేనని, అడ్వాన్స్ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. అలానే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, నిరుద్యోగ యువతకు 20 లక్షలు ఉద్యోగాల కల్పన దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ఆనాడు జగన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాసంస్థలకు పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4 వేల 287 వందల కోట్లను చెల్లించేందుకు నేడు అడుగులు పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.




### ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు

ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయని న్యూటన్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి స్పష్టం చేశారు. అడ్వాన్స్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ పొంది, ఆరు నెలల్లో ఉద్యోగం సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. కష్టపడైనా ఇష్టంగా చదివితే, మంచి ఉద్యోగాలు సాధించడమే కాకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతారని భరోసా ఇచ్చారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డిలను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్ష సర్వే కార్యక్రమంను పర్యవేక్షించిన కమీషనర్ వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)

ఒంగోలు నగరంలోని క్లౌ పేట సచివాలయం పరిధిలో జరుగుతున్న నక్ష సర్వే కార్యక్రమంను ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా కమీషనర్ కె .వెంకటేశ్వరావు మాట్లాడుతూ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేపట్టిన ఈ నక్ష సర్వే లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 10 యుఎల్‌బీలు మాత్రమే ఉన్నాయని, ఈ సర్వే ద్వారా అర్బన్ ప్రాపర్టీస్ అని డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే ను 45 రోజులలో పూర్తిచేసేందుకు మన ఒంగోలు నగరంలో 42 టీమ్స్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సర్వే చేయడం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటోంది అని, అలానే సరిహద్దు గొడవలు లేకుండా ఉంటోందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువు లోపల సర్వే పూర్తి చేసిన యుఎల్‌బీలకు కేంద్ర ప్రభుత్వం 3 విడతలుగా 30 కోట్లు రూపాయలు ఇన్సెంటివ్స్‌గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్‌తో పాటు టీపీఓ బాబురావు, టీపీఎస్ శివ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం

### మాజీ మంత్రి కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)

కాకాణిపై కేసు నమోదైనప్పటి నుండి గత నాలుగు రోజులుగా కాకాణి నివాసానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాకాణి నివాసం కిటకిటలాడుతుంది. కాకాణితో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితరులు భేటీ అయ్యారు. అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం తప్ప, భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నా కోసం గత నాలుగు రోజులుగా రేయింబవళ్లు మా నివాసం వద్దే, నాకు రక్షణగా నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను చూస్తే, గర్వంగా అనిపిస్తుందన్నారు. జగనన్న నాయకత్వంలో ఏ చిన్న కార్యకర్తకు అన్యాయం జరిగినా, సంఘటితంగా అందరం నిలబడతామనే స్ఫూర్తి నింపారు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హ్యాట్సాఫ్ అన్నారు.





కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు పన్ని అక్రమ కేసులు బనాయించి, జైళ్లకు పంపాలని చూస్తే, ప్రజలు తిరగబడి రోడ్లపై వస్తారని, నాపై మోపిన అక్రమ కేసు విషయంలో రుజువైందన్నారు. పోలీసులు మాత్రం రోజుకు ఒక్కరిని తీసుకువచ్చి, తప్పుడు స్టేట్ మెంట్లు నమోదు చేసే పనిలో బిజీ బిజీగా ఉన్నారన్నారు. పోలీసు వ్యవస్థ పక్షపాత వైఖరి వ్యవహరిస్తున్నా, న్యాయస్థానాల ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం మాకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తామంటున్న ఉడత బెదిరింపులకు భయపడేవారు ఎవ్వరూ లేరన్నారు. నాపై అక్రమ కేసు విషయంలో నాకు అండగా నిలిచిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరీ ముఖ్యంగా, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి హృదయపూర్వక ధన్యవాదాలు అని మాజీ మంత్రి కాకాణి తెలిపారు.

# విద్యుత్ లేనిదే ప్రపంచం లేదు



**పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత మనదే**
**ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా**
**సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి**
**టీడీపీ కూటమి పాలనలో ఆక్వా రైతులకు మళ్లీ మంచి రోజులు**
**జోన్, నాన్ జోన్ నిబంధనలు లేకుండా రూ.1.50కే యూనిట్ విద్యుత్**
**వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దోపిడీలతో విద్యుత్ రంగంపై పెనుభారం**
**పొదలకూరులో విద్యుత్ శాఖ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)**
ప్రస్తుత రోజుల్లో బతకడానికి ఆహారం ఎంత అవసరమో కరెంటు కూడా అంతేనని, కరెంట్ లేకపోతే ప్రపంచం ముందుకు నడవని పరిస్థితి ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్లలో విద్యుత్ శాఖ మీద వివిధ రూపాల్లో భారీగా భారం పెంచేశారు. ట్రాన్స్ పార్మర్లు, స్మార్ట్ మీటర్లు, తీగలు, కండక్టర్లు తదితర అన్ని పరికరాల కొనుగోలులోనూ దోపిడీ ఉందన్నారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించడం శుభపరిణామన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో జోన్, నాన్ జోన్ అనే తేడా లేకుండా ఆక్వా రంగానికి రూ.2కే యూనిట్ విద్యుత్ అందించారన్నారు. మీ బిడ్డ మీబిడ్డ అని చెప్పుకునే జగనన్న రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తానని జోన్, నాన్ జోన్ పేరిట గందరగోళానికి తెరలేపారని ఆరోపించారు. జోన్ పరిధిలోకి వైసీపీ నాయకులు, సానుభూతిపరులను మాత్రమే తెచ్చారు. నాన్ జోన్ పరిధిలో రూ.5కి పైగా భారం మోపారన్నారు. ఉదాహరణకు కృష్ణపట్నంలో ఉప్పు కాలువ, సముద్రం మధ్య ఆక్వా సాగు చేసే రైతులకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో యుద్ధప్రాతిపదికన విద్యుత్ సౌకర్యం కల్పించాం. టీడీపీ ప్రభుత్వం మారగానే ఏడుగురు వైసీపీ సానుభూతి పరులను మాత్రమే జోన్ పరిధిలోకి తెచ్చారు..మిగిలిన రైతులందరిపై నాన్ జోన్ పేరుతో పెనుభారం మోపారు. ఇకపై ఆక్వా రైతులందరికీ జోన్, నాన్ జోన్, చిన్నరైతు, పెద్దరైతు అనే తేడా లేకుండా రూ.1.50కే విద్యుత్ ఇమ్మని చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలి..అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకుని సోలార్ యూనిట్లు పెట్టించుకోవాలన్నారు. నీటితో పాటు కరెంటును పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సోమిరెడ్డి తెలిపారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్ల పై సమీక్ష





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)**
నెల్లూరు రూరల్ గురువారం జరిగిన బారాషాహీద్ దర్గాలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై నెల్లూరు నగర కమీషనర్ సూర్యతేజ, నగర డిఎస్పీతో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. దేవస్థానాలు, మసీదు, చర్చులు వద్ద ఫ్లెక్సీలు వద్దని, ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతింటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం అధ్యక్షురాలిగా బండి లక్ష్మీదేవి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 27)**
మార్కాపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల ఎన్నిక జరిగిన సందర్భంగా వైసీపీ తరపున మండల ప్రజాపరిషత్ మార్కాపురం అధ్యక్షురాలిగా బండి లక్ష్మీదేవి ఏకగ్రీవంగా తిప్పాయపాలెం ఎంపీటీసీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని వారి కార్యాలయంలో కలసి అభినందించారు డివిజనల్ అభివృద్ధి అధికారి కల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగాని శ్రీనివాసులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## 45వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం

**కోడూరుపాడు మార్కండేయ కాలనీ నుంచి ప్రారంభం**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)**
నెల్లూరు రూరల్ పరిధిలోని 45వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం 1వ డివిజన్, కోడూరుపాడు మార్కండేయ కాలనీ నుంచి ప్రారంభమైంది. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుట తిలకం దిద్దారు మహిళలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలుసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కోడూరు రాజేష్ రెడ్డి, గంగి జయరామిరెడ్డి, కుడుముల చిరంజీవి, తంబి శ్రీనివాసులు, జావిద్, కల్లూరు మోహన్, బోడేదుల సునీల్, రామిరెడ్డి రమేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తంబి వెంకటరమణయ్య, పోరిని సీనయ్య, లక్ష్మయ్య, షేక్ షారుక్, రామిరెడ్డి జయ ఓబుల్ రెడ్డి, సర్వేపల్లి సుకుమార్, ఆమలూరు సుమంత్, తగరం మల్లికార్జున, 1వ డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ సువర్తికుడు పగడాల ప్రవీణ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది

**జేయంబి చర్చి కార్యదర్శి యాదాల రాజశేఖర్**
**అయన మరణం వెనుక నిజాలను వెలికి తీయ్యాలని డిమాండ్**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)**
ప్రముఖ అంతర్జాతీయ సువార్తికులు పగడాల ప్రవీణ్ ఆకస్మిక మరణం దురదృష్టకరమని, తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని ఒంగోలు జువేట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్ అన్నారు. చర్చి ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో ట్రెజరర్ జగజీవన్‌రావు తో కలిసి వారికి సంతాపం తెలియచేశారు. పగడాల ప్రవీణ్‌కు తమ సంఘంతో ఎంతో అనుబంధం ఉందని, ఆయన గుర్తు చేసుకున్నారు. గతంలో క్రిస్మస్ సందర్భంగా అనేక సందర్భాల్లో వారుతమ సంఘంలో ప్రసంగించారని గుర్తు చేస్తున్నారు. వారి మరణం వెనక కొంత అనుమానాలు కలిగి ఉందని క్రైస్తవ లోకం ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ నిష్పక్షపాతంగా, నిజాయితీతో దోషులు ఎవరో వెలికి తీసి క్రైస్తవులకు తగు న్యాయం చేయవలసిందిగా, రక్షణ కల్పించవలసిందిగా కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, మతాల మధ్య ఘర్షణలు తలెట్టకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు హెరాల్డ్ మోజెస్ పాల్గొన్నారు.

## పుచ్చలపల్లికి ఆదాల పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)**
నెల్లూరు రూరల్ మండలం వైసీపీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్‌రెడ్డి తండ్రి పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని పెనుబర్తి గ్రామంలో గురువారం జరిగిన ఆదిశేషారెడ్డి ఉత్తరక్రియలకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల ఆదిశేషారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదిశేషారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వై ఎస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, నాగా శ్రీనివాసులురెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లకొండ వెంకయ్య, తదితరులు ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణ విషయంలో నిర్ణయాన్ని రద్దు చేయాలి

**జై జనం పార్టీ అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)**
రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వెనక్కి తీసుకొని రద్దు చేయాలని జై జనం పార్టీ అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ అన్నారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జై జనం పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్గీకరణకు వ్యతిరేకమని అందరూ కలిసి ఉండాలని చెప్పిన మహానుభావుడు అని అన్నారు. మనువాద పార్టీలు ఎస్సీలను విభజించి ఓటు బ్యాంకు కోసం లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమంజసం కాదని రాష్ట్రంలో ఏకసభ్య కమిషన్ ఇచ్చిన తీర్పును కూడా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని దీనిపై అవసరమైతే ఉన్నత న్యాయస్థానానికి కూడా వెళతామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయాన్ని పక్కన పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు ఎస్కే జిలాని, జై జనం పార్టీ నాయకులు కే ఏసుదాసు, టి ధనరాజు, కేశవరావుతో పాటు జై జనం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుట్రపూరిత వర్గీకరణను అడ్డుకుంటాం

**మాల ఉద్యోగసంఘాల రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్**
**వర్గీకరణకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం వద్ద**
**మాల ఉద్యోగులు మాలసంఘాల జేఏసి ఆధ్వర్యంలో ధర్నా**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మనువాదుల చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తూ వర్గీకరణను ప్రోత్సహిస్తున్నారని దీనిని మాల ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి అశోక్ బాబు అన్నారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అడ్డం పెట్టుకొని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, ఆంధ్రలో కూటమి ప్రభుత్వం రెండు కూడా వర్గీకరణకు అమలు చేసేందుకు తీర్మానాలు చేశాయని, దీనినీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అశోక్‌బాబు అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జడ్జీలు ఇంకా అధ్యయనం చేస్తూనే ఉన్నారని అన్నారు. వెంటనే వర్గీకరణ ఉపసహించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రమాల మల్లికార్జున్,లాయర్ బాబురావు, వివేక్, మేడిద రవి, హరిచంద్ర, శాంతారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## 29న టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 27)
స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 42 వసంతాలు పూర్తయి, తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఈనెల 29వ తేదీ శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డులో మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం సూచించారు. కావున ప్రతి గ్రామం, వార్డులో పార్టీ అధ్యక్షులు తప్పనిసరిగా పార్టీ జెండాను ఆవిష్కరించాల్సిందిగా కోరారు.

## నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలి

### కమీషనర్ వెంకటేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)
ఒంగోలు నగరపాలక సంస్థకి చెల్లించాల్సిన ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా, గురువారం నెల్లూరు బస్టాండ్ దగ్గర్లో గల హెూటల్ సరోవర్, రాజధాని లాడ్జి , కోలాస్ హెూటల్ యాజమాన్యం, వారి పన్ను బకాయిలు మొత్తం సుమారు హెూటల్ సరోవర్ 8 లక్షల 80 వేల రూపాయలు, రాజధాని లాడ్జి సుమారు 7లక్షల రూపాయలు, కోలాస్ హెూటల్ వారు సుమారు 2 లక్షలు 50 వేల రూపాయలను చెక్కుల రూపేణా ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావుకి అందచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కూడా నగరపాలక సంస్థకి చెల్లించాల్సిన ఆస్తిపన్ను, కొళాయి పన్ను, ఖాళీ స్థలం పన్నుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం అందించిన 50% రాయితీ సదుపాయంను ఉపయోగించి వెంటనే చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌తో పాటు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర శెట్టి శ్రీనివాసులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు నాగార్జునరెడ్డి, శంకర్ , సునీల్, సాయి, సాయి రాఘవ, కిషోర్ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు కూరగాయలతో విశేష అలంకరణ



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 27)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం నెలబల్లి గ్రామంలో వెలసివున్న శ్రీ ముత్యాలమ్మ వారిని కూరగాయలతో విశేషంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి పెద్ద సంఖ్యలో మొక్కలు చెల్లించినట్లు గ్రామస్తులు తెలిజేశారు. గురువారం రాత్రి ముత్యాలమ్మ వారి ఊరేగింపు, గంగ పెట్టితో అమ్మవారు ఊరేగింపు , శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం నెలబల్లి గ్రామ ప్రజలు, కార్య నిర్వహణ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### ఎస్ఐ కె మాధవరావు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 27)
మండలంలోని వేములపాడు రహదారిలో ఎస్ఐ కే మాధవరావు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక సీట్‌లో కూర్చున్న వారు సైతం హెల్మెట్ ధరించాలన్నారు. లేకుంటే రూ.1000లు జరిమానా ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.



# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

### ఇఫ్తార్ విందులో మంత్రి స్వామి













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)
ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు శ్రీ.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుంటూరు రోడ్ లోని పీ.ఏ.జి. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ.బి.ఎన్.విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శ్రీమతి గంగాడ సుజాతతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇమామ్, మౌజామ్ లకు పెండింగ్ గౌరవ పారితోషకాలను చెల్లించామని, అల్లా దయతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. శాసనసభ్యులు విజయకుమార్, మేయర్ సుజాత మాట్లాడుతూ భక్తి భావానికి, సేవా గుణానికి పవిత్ర రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగము తరపున కలెక్టర్ ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. చిన ఓబులేసు , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఈ.డీ. ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సి.ఈ.ఓ. శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టాలి

### బీసీలకు రావాల్సిన ఫలాలను తక్షణమే అందించాలి

### బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బీసీ రమణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 27)
బీసీ కులగణన చేపట్టి బీసీలకు రావాల్సిన ఫలాలను తక్షణమే అందించాలని బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బీసీ రమణ అన్నారు. ఒంగోలు నగరంలోని స్థానిక దక్షిణ బైపాస్ కూడలి వద్ద గల బీసీ సమన్వయ కమిటీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి బీసీ సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ 52% గా ఉన్నటువంటి బీసీలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని అన్నారు. కొద్ది శాతం గా ఉన్న అగ్రవర్ణాలు అన్ని పదవుల్లో ఉంటూ అన్ని వర్గాలను శాసిస్తున్నాయని ఆ విధానానికి స్వస్తి పలికేందుకు బీసీలందరూ ఐక్యం కావలసిన అవసరం ఉందని తెలిపారు. బీసీ కులగల కోసం ఏప్రిల్ 11న ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు,రాష్ట్రంలో ప్రతిపక్షం లేని కారణంగా ప్రజల పక్షాన మాట్లాడేవారు కరువయ్యారని ఆరోపించారు, గతంలో ఏర్పడిన కుల గణాలను బయటకు రావడం జరిగిందని అందులో అన్ని రకాల కులాల కంటే అగ్రవర్ణాలు చాలా తక్కువ శాతం ఉన్నారని కానీ వారే ఈ పెత్తనం చేస్తూ రాజకీయ పదవులను కూడా అనుభవిస్తూ బీసీల యొక్క సామాజిక ఆర్థిక రంగాలను దెబ్బతీస్తున్నరని మండిపడ్డారు. అందుకోసం బీసీలందరూ ఐక్యంగా ఉండి బీసీ కులగణన సాధించుకొనుటకు అందరు సిద్ధం పిలుపు నిచ్చారు. జిల్లా బీసీ సవరణ కమిటీ చైర్మన్ బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా బీసీలు అందరు ముందుకు నడవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ, సిహెచ్ సుధాకర్, మస్తానరావు, శివప్రసాద్, కోటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## దుంపా రామచంద్రరెడ్డికి నివాళులఅర్పించిన నేదురుమల్లి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)
కలువాయి మండలం దాచూరు గ్రామపంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు దుంపా రామచంద్రరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు దుంప రామచంద్ర రెడ్డి ఉత్తరక్రియలును వారి నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ ఉత్తర క్రియలకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి దుంపా రామచంద్రరెడ్డి నివాసానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట కలువాయి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తోటి వారికి సాయం అందించడమే అల్లా మార్గం



### ముస్లిం మహిళలతో బయాన్ చేయడం ఆనందంగా ఉంది
### రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేసిన
### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 27)
మన ఇంద్రియాలను అదుపులో ఉంచుకుంటు తోటి వారికి చేతనైన సహాయం అందించడమే రంజాన్ పర్వదినం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి అన్నారు. గురువారం నగరంలోని స్థానిక గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమె ముస్లిం మహిళలతో కలిసి బయాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ గొప్పతనాన్ని విశిష్టతను వివరించారు. ముస్లింలు తమ తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా కళ్ళను అదుపులో ఉంచుకుంటూ చెడు చూడకూడదని, చెవులు చెడు వినకూడదని, నోరు చెడు మాట్లాడకూడదు అన్న మంచి సిద్ధాంతాలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాసాలు చేస్తారన్నారు గతంలో యాభై నాలుగో డివిజన్లో పర్యటించిన సందర్భంగా రంజాన్ పర్వదినం గురించి తెలుసుకున్నానని చెప్పుకొచ్చార ఈ సందర్భంగా ఆమె ముస్లిం మహిళలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ తోఫా అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్ కపిర రేవతి, విజయ, శ్రీ లక్ష్మి జానకి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

